క్లుప్తంగా

ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

తాంసి: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో తాంసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వైద్యాధికారి శ్రావ్యవాణి సిబ్బందితో కలిసి వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. వారి వెంట పీహెచ్ఎన్ సంపత్ కుమారి, సూపర్‌వైజర్ తులసీరాం, ఏఎన్ఎం లక్ష్మి, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం



వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్‌లోని వెల్‌నెస్ సెంటర్‌లో శుక్రవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ప్రీతల్ రాథోడ్, వాణి రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వృద్ధులకు వచ్చే వ్యాధులు, మెదడు, వెన్నుముక, కంటి సమస్యలు, వినికిడి సంబంధిత వాటికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. వృద్ధాప్యంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలను ఆయుష్ వైద్య విధానాల ద్వారా సులువుగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు మేఘనాథ్, ప్రీతి, సంజీవ్ కుమార్, నారాయణ, జయ పాల్గొన్నారు.

12లోగా డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

ఆదిలాబాద్‌టౌన్: డిగ్రీ 6వ సెమిస్టర్‌లో ఒక సబ్జెక్ట్ తప్పిన వారికి పరీక్ష రాసే అవకాశాన్ని కాకతీయ యూనివర్సిటీ కల్పించిందని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అతీఖ్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

బజార్‌హత్నూర్: తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ రాథోడ్ ప్రహ్లాద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జాతర్ల గ్రామంలో బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్ కోసం పొదుపు చేసుకోవాలని, స్వయం ఉపాధి పొందాలని ఆసక్తి గల మహిళలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా బ్యాంకు లింకేజీ రుణం పొందవచ్చన్నారు. ప్రధానమంత్రి జీవిత బీమా యోజన, ప్రమాద బీమా పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం గణేష్, సీసీ తొట్ల శంకర్, గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్, గ్రామపటేల్ భీంరావ్, పేందుర్ ఈశ్వర్, లక్ష్మణ్, జ్యోతిరాం, దేవుబాయి, సత్తరాం, నరేశ్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



కండువా కప్పుతున్న కంది శ్రీనివాసరెడ్డి

కైలాస్‌నగర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రజాసేవభవన్‌లో జైనథ్ మండల ఆదివాసీ ప్రధాన్ అధ్యక్షుడు కోవ ప్రభాకర్ ఆధ్వర్యంలో 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఫైజల్లా ఖాన్, రాందాస్ నాక్లే, గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట

జైనథ్: మండలంలోని తరోడ(బి) గ్రామంలో విద్యుత్ అధికారులు పొలం బాట పట్టారు. శుక్రవారం భోరజ్ సెక్షన్ ఏఈ గంగాధర్ ఆధ్వర్యంలో విద్యుత్ వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. డీఈ హరికృష్ణ, ఏడీ శ్రావణ్ హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. లో వోల్టేజీ సమస్యకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ఆదివాసీ జెండా ఎగురవేశారు. కుమురంభీం చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆదివాసీల నృత్యాలు ఆకట్టుకున్నాయి. తరతరాల నుంచి వస్తున్న ఆచారాలను నేటి తరానికి అందించాలని పిలుపునిచ్చారు. – సాక్షి, నెట్‌వర్క్



ఇంద్రవెల్లి: నినాదాలు చేస్తున్న ఆదివాసీలు



నేరడిగొండ: నినాదాలు చేస్తున్న ఆదివాసీలు

- తాంసి, భీంపూర్ మండలాల్లోని ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భీంపూర్ మండలంలోని కొజ్జన్‌గూడ, అర్లి(టి), కరన్‌వాడీ, జల్‌కోరి, తాంసి మండలంలోని అంబుగాం, లీంగూడ గ్రామాల్లో ఆదివాసీ జెండా ఎగురవేశారు. నాయకులు మడావి జనార్దన్, యాదవ్‌రావు, కుమ్ర సుధాకర్, కుర్సింగే లక్ష్మణ్, పుర్క శ్రీకాంత్, నైతం సంజీవ్ పాల్గొన్నారు.
- ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని గోండ్‌గూడ నుంచి ఆదివాసీ స్మారక జెండా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కుమురం భీం చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, కనక తుకారం, సోయం రాందాస్, కోరెంగా సుంకట్‌రావ్ పాల్గొన్నారు.
- ఇచ్చోడ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివాసీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కుమురం భీం విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు ఆత్రం మహేందర్, సిడాం మురళి పాల్గొన్నారు.
- బజార్‌హత్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో కుమురంభీ విగ్రహాలకు నాయకులు, అధికారులు, ఆదివాసీలు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జగదీష్, మడవి ప్రకాష్, కృష్ణరావ్, నాగోరావ్, పెందూర్ ఈశ్వర్, సాయన్న పాల్గొన్నారు.
- నేరడిగొండ మండల కేంద్రంతో పాటు వాంకిడి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుడుందెబ్బ నాయకులు తొడసం శంకర్, ఆత్రం సోనేరావు, కోట్నాక్ కోటేశ్వర్, ఆత్రం భీంరావు, మండాడి క్రిష్ణ, కుమ్రం జంగు, సిడాం ప్రవీణ్ కుమార్, సెడ్మకి శంభు, రాజు పాల్గొన్నారు.
- సిరికొండ మండల కేంద్రంలోని కుమురం భీం చౌక్ వద్దకు ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కుంరం యాదవ్‌రావు, అమృత్‌రావు, పాండు, బారిక్‌రావు, అమృత్, దత్తు, రఘురాం పాల్గొన్నారు.
- బోథ్ బోథ్‌తో పాటు సొనాల, పట్నాపూర్ గ్రామాల్లో ఆదివాసీలు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, చంటి, సురేందర్, అమృత్ రావ్, రామెల్లి భోజన్న పాల్గొన్నారు.
- నార్నూర్, గాదిగూడ మండలాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ పెద్దలు మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవన్నారు. హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. ఝరి రాయి సెంటర్ సార్‌మేడి దౌలత్‌రావు, మెస్రం దేవురావు, మాడవి చంద్రహారి, పెందూర్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.
- బేల కుమురం భీం చౌరస్తాలో భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ జెండాను మండల రాయిసెంటర్ అధ్యక్షుడు కొరంగే సోనేరావు ఆవిష్కరించారు. కుమురం భీంకు జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కొరంగే సోనేరావు, కొరంగే జంగ్‌షా, నైతం పురుషోత్తం, కొడప భీంరావు, నాయకులు పెందుర్ రాందాస్, మెస్రం బాజీరావు పాల్గొన్నారు.

జైనథ్: ఆదివాసీలు ఐక్యంగా ఉండాలని ఆదివాసీ పర్ధాన్ సమాజ్ మండల అధ్యక్షుడు పంద్రే గంగా ప్రసాద్ అన్నారు. మండలంలోని ఆకోలి గ్రామంలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కుమురం భీం చిత్రపటానికి నివాళులర్పించి, జెండా ఆవిష్కరించారు.

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఆదివాసీ ప్రపంచ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ కొలాం గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొడప సోనేరావ్, గోవింద్‌రావ్, కుమ్ర రాజు, టేకం ముత్త, మడావి జంగు, లచ్చు పటేల్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కుమరం భీం చౌరస్తాలోని భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కంది శ్రీనివాస రెడ్డి, ఆనంద్‌రావ్, భూపెల్లి శ్రీధర్, ఆర్క శేషరావ్ పాల్గొన్నారు.



తాంసి: నివాళులర్పిస్తున్న గిరిజనులు



బజార్‌హత్నూర్: చింతలసాంగ్వీలో..



ఇచ్చోడ: సిరిచెల్మలో..



సిరికొండ: పాల్గొన్న ఆదివాసీలు



బోథ్: ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు



నార్నూర్: మాట్లాడుతున్న ఆదివాసీ పెద్దలు



బేల: నివాళులర్పిస్తున్న నాయకులు



జైనథ్: నివాళులర్పిస్తున్న నాయకులు

మెరుగైన వైద్య సేవలు అందించాలి



రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

ఇచ్చోడ: ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. వైద్యాధికారులు, సిబ్బందితో మాట్లాడారు. 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. గర్భిణులు, బాలింతల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైద్యాధికారులు కిరణ్‌కుమార్, అలేఖ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

జైనథ్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని జైనథ్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నైనత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డ్రై డే.. ఫ్రై డే నిర్వహించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో వైద్య శిబిరం నిర్వహించి, విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి

ఉట్నూర్‌రూరల్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మండల మాల ఉద్యమ కమిటీని ఎన్నుకున్నారు.

కూలిన భారీ వృక్షం

బేల: మండల కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఉన్న భారీ రావి వృక్షం శుక్రవారం ఒక్కసారిగా కుప్పకూలింది. అంగన్‌వాడీ మరుగుదొడ్లు, ప్రహరీ దెబ్బతిన్నాయి.

నీరు నిల్వ ఉండకుండా చూడాలి

తాంసి: ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి వెంకట రమణ అన్నారు. శుక్రవారం లీమ్ గూడ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

'సుప్రీం' తీర్పును స్వాగతిస్తున్నాం

ఆదిలాబాద్‌రూరల్: ఎస్సీల వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు మల్యాల మనోజ్ మాదిగ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

ఆదిలాబాద్: శ్రావణమాసం, శుభముహూర్తాలను పురస్కరించుకొని ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్సులు అద్దెకు తీసుకునేవారికి పది శాతం రాయితీని కల్పిస్తున్నట్లు ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6 నుంచి సెప్టెంబర్ 3 వరకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 99592 26002, 73828 40020 సంప్రదించాలని సూచించారు.

నేడు డయల్ యువర్ డీఎం..

ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ డిపో మేనేజర్ కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ సమస్యలు, సలహాలు, సూచనలు చేయవచ్చని పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగే ఈ కార్యక్రమానికి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఇచ్చేవారు 99592 26002 సంప్రదించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎస్ఈ జేఆర్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని భాగ్యనగర్, వడ్డెర కాలనీ, క్రాంతినగర్, హమాలీవాడ, తాటిగూడ, మహాలక్ష్మివాడ, చిల్కూరిలక్ష్మినగర్, అంబేద్కర్‌చౌక్, శివాజీ చౌక్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సీసీఐ సబ్‌స్టేషన్ పరిధిలోని జీఎస్ ఎస్టేట్, తిర్పెల్లి, బడ్డా మొహల్లా, బ్రాహ్మణవాడలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు. రిమ్స్ సబ్‌స్టేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీ, కలెక్టర్ చౌక్, సంజయ్‌నగర్, కైలాస్‌నగర్, రిమ్స్ ఆస్పత్రి ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

బోథ్: బోథ్, పొచ్చెర సబ్‌స్టేషన్‌ల మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సబ్ ఇంజనీర్ వెంకటేశ్ అన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివా రం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ఇన్‌చార్జి ఏఈ రాజు తెలిపారు. ఇచ్చోడ, నర్సాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వి ద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నా రు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కుమురం భీం ఆశయ సాధనకు కృషి చేయాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: కుమురం భీం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండలంలోని కుంటాల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా కుమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుమురం భీంను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంతకుముందు ఆదివాసీ మహిళను శాలువాతో సన్మానించారు. మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి, సాబ్లే ప్రతాప్ సింగ్, దేవేందర్ రెడ్డి, సురేందర్, సంతోష్, ఇందల్, అశోక్ పాల్గొన్నారు.



ఆదివాసీ మహిళను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

ఉట్నూర్‌రూరల్: ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ కేబీ ప్రాంగణంలోని పీఎంఆర్‌సీ భవనంలో ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ర్యాలీలో పాల్గొని, కుమురం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచానికి నాగరికతను నేర్పింది ఆదివాసీలేనని అన్నారు. ఆదివాసీలు తనను ఆశీర్వదించి చట్టసభకు పంపారని వారి రుణం తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పుర్కబాపురావు, మర్సుకోల తిరుపతి, బాజీరావు, హన్మంత్‌రావు, మాజీ ఎంపీపీ జైవంతరావు, మంగం విశ్వంరావు, బొంత ఆశారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



బోథ్: పుట్ట వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్, సతీమణి



తాంసి: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



ఇంద్రవెల్లి: పుట్ట వద్ద మహిళల సందడి



నార్నూర్: సంప్రదాయ నృత్యం చేస్తున్న గ్రామస్తులు



నేరడిగొండ: పుట్టలో పాలు పోస్తున్న విద్యార్థులు

నేరడిగొండ/ఇంద్రవెల్లి/బోథ్/తలమడుగు/నార్నూర్/సిరికొండ/తాంసి: ఆయా మండలాల్లో నాగులపంచమి వేడుకలను శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాము పుట్టల వద్ద ప్రత్యేక పూజలు చేసి, పాలు పోశారు. లంబాడా, మథుర కులస్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉయ్యాలు ఊగారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సతీమణి హరిప్రియతో కలిసి బోథ్ ఎక్స్‌రోడ్ ప్రాంతంలోని పుట్టలో పాలు పోసి పూజలు చేశారు. ఉదయం నుంచే ఆలయాలు కిక్కిరిశాయి.

మొక్కలను సంరక్షించాలి

ఆదిలాబాద్‌టౌన్: భావితరాలు ఆరోగ్యంగా బాగుండాలంటే నాటిన మొక్కలను సంరక్షించాలని మహాలక్ష్మివాడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లి కిషన్ అన్నారు. శుక్రవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జెడ్పీ డిప్యూటీ ఇంజనీర్ రాజేష్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడలో గల ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.



ఇచ్చోడ: మొక్కలు పంపిణీ చేస్తున్న ప్రత్యేకాధికారి

ఇచ్చోడ: ప్రతిఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని మండల ప్రత్యేకాధికారి పుల్లయ్య అన్నారు. శుక్రవారం బోరిగామ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

బోథ్: మండల వ్యాప్తంగా స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం కొనసాగుతోంది. మండలంలోని పొచ్చెర జలపాతం వద్ద ఫారెస్టు అధికారులు మొక్కలు నాటారు.

బేల: ప్రతి ఒక్కరు మొక్కలను కాపాడాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేకాధికారి మనోహర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటారు.

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తలమడుగు: తపాలాశాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ అధికారి తలర్ల రాములు అన్నారు. శుక్రవారం మండలంలోని బరంపూర్ గ్రామ రైతువేదికలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. తపాలాశాఖలో అందిస్తున్న వివిధ రకాల సేవలను వివరించారు. చిన్న మొత్తాల పొదుపు ప్రారంభిస్తే భవిష్యత్ బాగుంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్, మాజీ ఎంపీటీసీ రంజిత్ రెడ్డి, గ్రామ పెద్దలు పోతారెడ్డి, ప్రతాప్, మల్లారెడ్డి,పోస్టల్ అధికారులు రవీందర్ రెడ్డి, మురళీ, జ్యోతి, కళావతి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారి రాములు